

భువనేశ్వర్‌కు ఐఎఫ్‌ఎస్‌లో ఆల్ ఇండియా 31వ ర్యాంక్

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండలంలోని మారుమూల గ్రామమైన రెడ్డివారిపల్లెకు చెందిన సాధారణ రైతు కుటుంబానికి చెందిన నారా భువనేశ్వర్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌లో ఆల్ ఇండియా 31వ ర్యాంక్ సాధించాడు. అతని తల్లితండ్రులు నారా వెంకట సుబ్బయ్య, మునీరమ్మ సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి ఉపాధ్యాయలుగా స్థిరపడ్డారు. వీరికి ఇద్దరు సంతానం. కూతురు పూర్ణిమ పశువైద్య అధికారి. కుమారుడు భువనేశ్వర్ 10వ తరగతి వరకు ప్రయివేట్ పాఠశాలలో, ఇంటర్ విజయవాడలో, ఐఐఎస్‌టి త్రివేండ్రమ్‌లో పూర్తి చేశారు. అనంతరం సివిల్స్ సాధించాలని ఢిల్లీ వెళ్లి ప్రయివేట్ ఆల్ ఇండియా ఫారెస్ట్ సర్వీస్‌లో 31వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. తల్లితండ్రులు, భార్య సంతోషం వ్యక్తం చేసారు.



భువనేశ్వర్‌కు స్వీట్లు తినిపిస్తున్న కుటుంబ సభ్యులు

బీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాల విద్యార్థి అనుమానాస్పద మృతి



పాఠశాల వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థి బంధువులు

విద్యార్థి మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లి, బంధువులు

విద్యార్థి కడుపు వద్ద తీవ్రగాయం

ఆందోళనకారులపై లాఠీఛార్జ్ చేస్తున్న పోలీసులు

శరీరంపై తీవ్రగాయాలు
పాఠశాల వద్ద తల్లిదండ్రుల ఆందోళన
ఫర్నీచర్ ధ్వంసం - తీవ్ర ఉద్రిక్తత
ఆందోళనకారులపై పోలీసుల లాఠీఛార్జ్
పాఠశాల గుర్తింపు రద్దు
ఐదుగురితో కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి -ఖాజీపేట

మండలంలో విషాదం చోటుచేసుకుంది. కొత్త నెల్లూరు సమీపంలోని బీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి సోహిత్(11) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ సంఘటన జిల్లాలో కలకలం రేపింది. మృతుడు సోహిత్ తల్లిదండ్రులు నాగరాజు, లలిత పాఠశాల ఆందోళనకు దిగారు. పాఠశాల సిబ్బంది కొట్టడంతోనే తమ బిడ్డ మృతి చెందారని తల్లిదండ్రులు, బంధువులు ఆరోపించారు. మృతదేహంపై కమిలిన గాయాలు ఉండడంతో అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు బంధువులు అనుమానం వ్యక్తం చేశారు. పులివెందులకు చెందిన సోహిత్ బీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. పాఠశాలలోని వసతి గృహంలో ఉంటూ విద్యను అభ్యసిస్తున్నాడు. శనివారం ఉదయం విద్యార్థి కడుపునొప్పిగా ఉందని చెప్పడంతో పాఠశాల యాజమాన్యం.. విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. విద్యార్థిని ద్విచక్ర వాహనంలో చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోని మృతి చెందాడు. విద్యార్థి మృతదేహాన్ని పాఠశాల వద్దకు తీసుకెళ్లి పరిశీలించగా శరీరంపై కమిలిన గాయాలు ఉండడంతో విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుగా మున్నీరుగా విలపించారు. సోహిత్ శరీరంపై గాయాలు ఉండటంతో పాఠశాల వద్దకు వచ్చి ప్రశ్నిస్తే తమకు తెలియదని పాఠశాల యాజమాన్యం సమాధానం దాటవేశారన్నారు. విద్యార్థి మృతికి పాఠశాల యాజమాన్యం, హాస్టల్ వార్డనే కారకులని పూర్తిస్థాయిలో విచారణ జరిపి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. వసతి గృహంలో ఉంటున్న సిబ్బంది తమ బిడ్డను కొట్టారని బంధువులు ఆరోపించారు. హాస్టల్లో ఏం జరిగిందో సిసి కెమెరాల పుటేజీని పరిశీలించాలని కోరినా పోలీసులు కానీ పాఠశాల యజమాన్యం కానీ స్పందించలేదని తల్లిదండ్రులు ఆరోపించారు. తమకు న్యాయం జరిగేంతవరకు కదిలే ప్రసక్తే లేదని విద్యార్థి బంధువులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘ నాయకులు పాఠశాల ఎదుట బైఠాయించారు. యాజమాన్యం వచ్చి విషయం చెప్పేంతవరకూ ఇక్కడ నుంచే కదిలే ప్రసక్తే లేదంటూ ఆందోళనకు దిగారు. ఆందోళనకారులు పాఠశాల కిటికీ అద్దాలను పగలగొట్టారు. సాయంత్రం నాలుగు గంటల వరకు పాఠశాల ఆవరణంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మైదుకూరు డిఎస్‌పి శ్రీధర్‌గౌడ్, సిఐలు నరేంద్రారెడ్డి, వెంకట చలపతి, అశోక్‌రెడ్డి, ఎస్ఐ కులాయప్ప సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపుచేసే ప్రయత్నం చేశారు. ఒకానొక సందర్భంలో ఘర్షణ వాతావరణం నెలకొనడంతో ఘర్షణ చోటు చేసుకోకుండా భారీగా మోహరించిన పోలీసులు ఆందోళనకారులపై లాఠీఛార్జ్ చేశారు. పోలీసులు జోక్యంతో తల్లిదండ్రులు, బంధువులు సోహిత్‌ను పోస్టుమార్టంకు రిమ్స్‌కు తరలించారు. సోహిత్ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.




ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

న్యాయం చేయాలి : సోహిత్ తల్లిదండ్రులు

తమకు న్యాయం చేయాలని సోహిత్ తల్లిదండ్రులు నాగరాజు, లలిత డిమాండ్ చేశారు. తమ కుమారుడు మృతికి పాఠశాల యాజమాన్యమే కారకులని, తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తమ కుమారుడు మృతి చెందినా పాఠశాల యాజమాన్యం పట్టించుకోకపోవడం, కడుపునొప్పితో బాధపడుతున్నా ఆసుపత్రిలో చేర్పించకపోవడం పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శమని పేర్కొన్నారు. పాఠశాలను సీజ్ చేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. పోలీస్‌లు సైతం పాఠశాల యాజమాన్యానికే పత్తాసు పలుకుతున్నారని, తమకు న్యాయం చేస్తారన్న నమ్మకం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా న్యాయం జరగదన్న నమ్మకం తమలో లేదని అందుకే ఫిర్యాదు చేయలేదని తల్లిదండ్రులు పేర్కొన్నారు.

పాఠశాల గుర్తింపు రద్దు

బీరం శ్రీధ ర్‌రెడ్డి పాఠశాలలో విద్యార్థి మృతి కారణంగా పాఠశాలకు అన్ని అనుమతులు రద్దు చేస్తూ డిఇఒ రాఘ వరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. జరిగిన ఘటనపై పూర్తి స్థాయిలో ఐదుగురు సభ్యులతో కూడిన నిజనిర్ధారణ కమిటీ ఏర్పా టు చేసినట్లు పేర్కొన్నారు. విచా రణ కమిటీ చైర్మన్‌గా ఎండిఎం ఎడి, సభ్యులుగా ఎంఇఒ-1 ఎంఇఒ-2, డిప్యూటీ ఇఒ, తహశీ ల్దార్‌లను నియమించారు. ఉత్తం ర్వులను తక్షణం అమలయ్యేలా చర్యలు చేపట్టారు. ఆదివారం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.



Proceedings of the District Educational Officer, Y S R district.

Present : Y Raghava Reddy , B A Ed (NCERT), MA & M Ed

Rc No . A& I / 2023. Dated 01/07/2023.

Sub:- Death of a student by name Mr Suhaith of 6th class at B Sridh[ar] Reddy School , Khajipet , YDR district - It was a suspicious death reported in the media as there are some injuries- ordering f[or] immediate closure of the school and constituting a 5 man committ[ee] enquiry chaired by AD-MDM - orders - issued.
Ref: Message in social media
2. Report from the MEO, Khajipet

&&&&&

The attention of the management of Beeram Sreedhar Reddy school Khajipet is invited to the subject cited above where a student [by] name Mr Suhaith of 6th class died . As seen from the photos of th[e] boy having injuries on the body , it is almost a suspicious death f[or] which the management is totally held responsible .
In view of the above the following actions are taken :

1. The school is closed and other statutory permissions are withdrawn with immediate effect.
2. The 5 man committee is constituted with AD- MDM as chairman and MEO-1 & 2 , Dy E O Kadapa and Tahsildar as the members to conduct detailed inquiry .
3. The MEOs -1 &2 shall take responsibility to inform parents to take boarding students home and conduct parents meeting tomorrow to shift students to schools of their choic[e]
4. The MEO-1 shall file the complaint with the police as it is a suspicious death .

Hence the proceedings shall be acknowledged .

(Raghava Reddy Yeddul[a])
DE[O]

To
The corespondent of the school ,
The HM of the school ,
The MEO I & II of Kazipet,
The AD -MDM of this office ,
The Tahsildar , Khajipet .

పాఠశాల గుర్తింపును రద్దు చేస్తూ డిఇఒ ఇచ్చిన ఉత్తుర్వులు

యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : సిఐటియు

ఆరవ తరగతి విద్యార్థి సోహైల్ మృతికి కారణమైన బీరం శ్రీధర్‌రెడ్డి విద్యా సంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కామనూరు శ్రీనివాసులరెడ్డి, బి.మనోహర్ డిమాండ్ చేశారు. విద్యార్థి మృతి బాధాకరమన్నారు. విద్యార్థి మృతిపై విచారణ చేపట్టాలన్నారు. విద్యా సంస్థల గుర్తింపును వెంటనే రద్దు చేయాలన్నారు. లక్షలాది రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పీక్క తింటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇట్లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

విద్యా సంస్థను సీజ్ చేయాలి : డివైఎఫ్ఐ

విద్యార్థి మృతికి కారణమైన బీరం శ్రీధర్‌రెడ్డి విద్యా సంస్థను సీజ్ చేయాలని, యాజమాన్యంను అరెస్టు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి.శివకుమార్ నగర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు డిమాండ్ చేశారు. విద్యార్థి కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఇంటర్మీడియట్, స్కూలు, హాస్టల్, నీట్ కోచింగ్ రకరకాల పేర్లతో నడుపుతూ లక్షలాది రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పీక్క తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి తొడకు గాయమైనట్లు ఉన్నదన్నారు. ఈ విద్యా సంస్థపై అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతోనే యాజమాన్యం అడ్డూఅదుపులేకుండా పోతోందన్నారు. పాఠశాల విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ప్రభుత్వ పాఠశాలలకే పరిమితం కాకుండా ప్రయివేట్, కార్పొరేట్ విద్యా సంస్థలను తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు

విద్యార్థి మృతిపై విచారణ చేపట్టాలి : విద్యార్థి సంఘాలు

విద్యార్థి మృతిపై విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. యాజమాన్యంపై చర్యలు తీసుకొని విద్యా సంస్థను సీజ్ చేయాలని తెలిపారు. బీరంరెడ్డి పాఠశాలను సీజ్ చేయాలని, విద్యార్థి కుటుంబానికి రూ.50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్ డిమాండ్ చేశారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, డిఇఒ రాఘవరెడ్డి ప్రభుత్వ పాఠశాలలకే పరిమితం కాకుండా ప్రయివేట్ విద్యాసంస్థల్లో పర్యటించాలన్నారు.



విద్యార్థిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి బైక్‌పై తీసుకెళ్తున్న బంధువులు

వంద శాతం బయోమెట్రిక్ పూర్తి చేయాలి

- జెవికె సమీక్షలో కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో ఇప్పటికే పంపిణీ పూర్తి చేసిన జగనన్న విద్యా కానుక బయోమెట్రిక్ ఆథెంటిఫికేషన్ వారంలోపు వంద శాతం పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో జగనన్న విద్యా కానుక, స్కూల్ డ్రాప్‌ఔట్స్, 6, 8, 10 తరగతుల గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో పెంపు, పాఠశాలల్లో చేపట్టిన నాడు-నేడు పనుల అంశాలపై విద్యాశాఖ ఎంఇఒలు, సమగ్ర శిక్ష అధికారులు, మండల ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏ విద్యార్థీ చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో అమ్మఒడితోపాటు జగనన్న విద్యా కానుకలను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారని చెప్పారు. ఇందుకు సంబంధించి జగనన్న విద్యా కానుకలు అందజేసిన 1,54,789 మంది పిల్లల బయోమెట్రిక్ ఆథెంటికేషను వారంలోపు వందశాతం పూర్తి చేయాలని ఎంఇఒలను ఆదేశించారు. జిల్లాలోని వాలంటీర్లను కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని సూచించారు. వాలంటీర్లందరూ ప్రతి స్కూలుకు వెళ్లి బయోమెట్రిక్ ఆథెంటికేషను తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో డ్రాప్‌ఔట్స్ జీరో శాతానికి తీసుకురావాలన్నారు. 5 నుంచి 6, 7 నుంచి 8, 9నుంచి 10 తరగతులకు వెళ్లిన విద్యార్థుల గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో పెంచడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిఇఒ, ఎంఇఒలను ఆదేశించారు. వాలంటీర్లు సంక్షేమ , విద్య శాఖ అసిస్టెంట్లు, సిఆర్‌పిలందరూ ఎన్‌రోల్‌మెంట్ రేషియోను తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. ఈ అంశంపై అన్ని ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల హెచ్ఎంలతో సోమ, మంగళవారాలలో సమావేశం నిర్వహించి తగు సూచనలు జారీ చేయాలని డిఇఒలకు సూఇచంచారు. 10 తరవాత విద్యార్థులు ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఐటిఐ, వృత్తి విద్య కోర్సులు తదితరాలలో చేరి ఉంటారని వారందరూ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని ఆర్ఐఒకు సూచించారు. పాఠశాలలో చేపట్టిన నాడు నేడు పనులలో పది కాంపోనెంట్స్ పనులను జూలై 31 లోగా పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. పనులకు సంబంధించిన ఫొటో అప్‌లోడ్ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో నీటి వసతితోపాటు మరుగుదొడ్లు, కిచెన్ షెడ్స్, క్లాస్ రూమ్ రిపేర్స్, విద్యుత్ సౌకర్యం, రూఫ్ రిపైర్స్ తదితర అంశాలలో సాధించిన ప్రగతి, వెనుకబడిన మండలాలలో గల కారణాలను సంబంధిత ఎంఇఒలు, మండల ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాడు నేడు పనులలో మండల ఇంజినీరింగ్ అధికారులు ఎక్కడైనా సరిగా స్పందించకుంటే కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందజేయాలని ఎంఇఒలు, హెచ్ఎం లకు సూచించారు. అనంతరం వివిధ అంశాలపై సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. సమీక్ష సమావేశంలో డిఇఒ పురుషోత్తం, ఆర్ఐఒ కృష్ణయ్య, జిల్లా సమగ్ర శిక్ష సిఎంఒ కరుణాకర్ పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

హనుమ వాహనంపై సౌమ్యనాథుడు



హనుమ వాహనంపై సౌమ్యనాథ స్వామి

ప్రజాశక్తి-నందలూరు

తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సౌమ్య నాథస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నాలుగో రోజైన శనివారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత సౌమ్యనాథ స్వామి మాఢవీధుల్లో విహరించారు. సాయంత్రం గ్రామోత్సవంలో భాగంగా హనుమ వాహనంపై భక్తుల గోవింద నామస్మరణ మధ్య ఊరేగించారు. కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి అన్నపూర్ణమ్మ కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేశారు. స్థానిక జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి కె.లత ఆధ్వర్యంలో ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు శాలువతో, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో టిటిడి డిప్యూటీ ఇఒ, ఆలయ ఇన్‌స్పెక్టర్ నటేష్ బాబు, దిలీప్ కుమార్, ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ అరిగెల సౌమిత్రి చంద్రనాథ్, అర్చకులు సునీల్ కుమార్ శర్మ, సాయికృష్ణశర్మ, బాలస్వామి, రుత్వికులు శ్రీనివాస్, ఎంజి కృష్ణతరుణ్, పార్థసారథి, భార్గవ్, సీతారాం, ప్రశాంత్, మనోజ్ కుమార్, పవన్ పాల్గొన్నారు.

20 సూత్రాల పథకం అమలుపై నిర్లక్ష్యం తగదు : పిసిసి

ప్రజాశక్తి - రాయచోటి

ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి 20 సూత్రాల అమలులో నిర్లక్ష్యం చేయడం తగదని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో రాయచోటి నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు ఎస్.అల్లా బకాష్ సిఎల్పీ ఆధ్వర్యంలో 20 సూత్రాల అమలు సందర్భంగా రాయచోటి నాయకులు ఆయనకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లా డుతూ 20 సూత్రాల కార్యక్రమం ఇందిరమ్మ మానస పథకమన్నారు. 1975 జూలై 1న నాటి ప్రధాని ఇందిరమ్మ ప్రారంభించారున్నారు. దారిద్ర్య నిర్మూలన, సామాన్య మానవుని జీవన ప్రమాణాల పెంపు లక్ష్యాలు ఇందులో 20 సూత్రాలు, 65 అంశాలు160 సూచికలు ఉంటాయిన్నారు. దారిద్ర్య నిర్మూలన, రైతుల, కార్మికుల, మహిళల, ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ సంక్షేమం, అందరికీ విద్య, ఆరోగ్యం, నీరు, ఇళ్లు ఇలా 20 సూత్రాలు ఉన్నాయని చెప్పారు. విద్యార్థి ప్రతిభకు మార్కులు, రాంకులు కొలబద్ద అయినట్లు రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుకు 20 సూత్రాల కార్యక్రమం కొలబద్ద కాంగ్రెస్ పాలనలో 2010-11,2011-12, 2012-13 ఆర్థిక సంవత్సరాలలో వరుసగా జాతీయ స్థాయిలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మొదటి స్థానం లో నిలిచిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం 20 సూత్రాల కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయడం శోచనీయమని వాపోయారు. కార్యక్రమంలో సమన్వయకర్త ఖదీర్, అమీర్, ఉపాధ్యక్షులు దినకర్ పాల్గొన్నారు.



తులసిరెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రక్తదానం గొప్పది

రాయచోటి : అన్ని దానాల్లోకెల్లా రక్త దానం గొప్పదని డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ అన్నారు. శనివారం పట్టణంలోని దీప బ్లడ్ బ్యాంక్‌లో హెల్పింగ్ హ్యాండ్స్ కీలక సభ్యులు సమీర్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సమీర్, తన్వీర్, తిలక్, జావీద్, మణి, సయ్యద్ అలీ, జావీద యువకులచే రక్తదానం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహమ్మద్, అబుజార్, నవాజ్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతలు పాల్గొన్నారు.

పోస్టుమాస్టర్‌గా నిరంజన్

వాల్మీకిపురం: వాల్మీకిపురం తపాలాశాఖ పోస్టు మాస్టర్‌గా నిరంజన్ శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న విశ్వనాథం ఇటీవల పదవీ విరమణ పొందడంతో కలికిరి పోస్టు మాస్టర్‌గా పని చేస్తున్న నిరంజన్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులు, ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి తపాలాశాఖలో అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించి, వారికి అవసరమైన సేవలు అందిస్తామన్నారు.

వైఎస్ఆర్ పంటల బీమా మంజూరు

రాయచోటి: ఖరీఫ్ 2022 సీజన్‌కు సంబంధించి 48,780 మంది రైతులకు 63,731 ఎకరాలకుగాను రూ. 9.89 కోట్లు మంజూరైనట్లు జిల్లా వ్యవసాయ అధికారి బి చంద్రనాయక్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద వేరుశనగ, టమోటా పంటలకు పరిహారం మంజూరైందని తెలిపారు. గ్రామం వారిగా లబ్ధిదారుల వివరాలను ఈనెల 3 వరకు ఆర్‌బికెలలో ప్రదర్శిస్తారన్నారు. రైతులు జాబితాలు పరిశీలించి ఏవైనా అభ్యంతరాలుంటే సంబంధిత ఆర్‌బికెలలో నమోదు చేసుకోవాలని చెప్పారు. త్వరలోనే పరిహారం రైతుల ఖాతాలోకి జమవుతుందన్నారు.

జీవామృతంతో నేల సారవంతం

వాల్మీకిపురం: రైతులు సాగు చేస్తున్న పంటలకు ప్రకృతి వ్యవసాయంలో తయారు చేసిన ద్రవ జీవామృతం పిచికారి చేయడంతో పంటకు సారవంతం లభిస్తుందని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు రిసోర్స్ పర్సన్ పెద్ద రెడ్డెయ్య అన్నారు. శనివారం మండలంలోని టి.సాకిరేవుపల్లికి చెందిన రైతు చంటి ఒక ఎకరం పొలంలో వరి పంటను పండించాడు. 450 లీటర్ల ద్రవ జీవామృతంను తయారు చేయించి పంటకు పిచికారి చేయించారు. జీవామృతం భూమి లోపల ఎక్కువ సంఖ్యలో సూక్ష్మజీవులు వృద్ధి చెందుతాయని, తద్వారా మొక్కకు కావలసిన పోషకాలు అందుతాయని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది వినోద్ పాల్గొన్నారు.

పొలికేక

ప్రజా'దృష్టి'

విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ వామపక్షాలు పొలికేక వేయడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం ఇటీవల ట్రూ అప్ ఛార్జీల పేరిట ఐదు రకాల వడ్డింపులను వసూలు చేస్తుండడం తెలిసిందే. దీనిపై సిపిఎం, సిపిఐ, టిడిపి సంయుక్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టిన సంగతి తెలిసిందే. సిపిఎం, సిపిఐ నాయకత్వాలు సంతకాల సేకరణ కార్యక్రమం మొదలుకుని విద్యుత్ భవన్ ఎదుట నిరసనలు, రౌండ్‌టేబుల్ కార్యక్రమాలు వరకు నిరసనల పరంపర కొనసాగుతోంది. అయినప్పటికీ రాష్ట్ర పాలకుల్లో చలనం కనిపించడం లేదు. దశాబ్ద కాలం కిందట వినియోగించిన విద్యుత్ యూనిట్లకు ట్రూ అప్ ఛార్జీల పేరిట ఐదు రకాలుగా అదనపు భారాలను మోపడం తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. విద్యుత్ రెగ్యులేటరీ అథారిటీ ట్రూ అప్ ఛార్జీల పేరిట ప్రజాభిప్రాయం తీసుకున్నామనే పేరుతో ఇష్టారాజ్యంగా వసూలు చేస్తుండడం విస్మయాన్ని కలిగిస్తోంది. దశాబ్దాల కిందట యూ నిట్లకు అదనపు ఛార్జీలను వసూలు చేస్తుండడం అటుంచితే ఇళ్లలో అద్దెలకు ఉన్న వారి సంగతి ఆందోళన కలిగివస్తోంది. ఎవరో వాడిన విద్యుత్ యూనిట్లకు ప్రస్తుతం ఉన్న వారు ఛార్జీలు చెల్లించాల్సి రావడవేమిటనే వాదన వినిపిస్తోంది. దీనికి రెండు రకాల కేటగిరీల పేరుతో సమానంగా వసూళ్లు చేస్తున్నామని విద్యుత్ శాఖ అధికారులు చెబుతుండడం సమజసంగా లేదనే విమర్శవినిపిస్తోంది. దశాబ్దం కిందట ఎవరో ఇష్టానుసారంగా వాడిని విద్యుత్ యూనిట్లకు ఇప్పుడు అద్దెకు దిగిన కుటుంబాలు చెల్లించాల్సి రావడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. కమర్షియల్ సర్వీసులకు ముందస్తు అడ్వాన్స్ పేరుతో భారీ ఛార్జీలను వసూలు చేస్తున్నారు. ముందస్తు అడ్వాన్స్‌లు చెల్లించడమేమిటి, అనంతరం వచ్చే బిల్లుల్లో తగ్గించుకోవడమేమిటనే వాదన వినిపిస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది మేలో డొమిస్టిక్, వ్యవసాయ, కమర్షియల్, ఇండ్రస్టియల్ సర్వీసుల నుంచి 13.57 కోట్లు యూనిట్ల విద్యుత్ వినియోగమైంది. కమర్షియల్, ఇండస్ట్రియల్ సర్వీసుల నుంచి ఇటువంటి భారాల్ని పూడ్చుకోవాలి. లేనిపక్షంలో ప్రభుత్వాలే ఇటువంటి భారాలను భరించడం సమంజసంగా ఉంటుందని చెప్పకోవచ్చు. రాష్ట్ర చరిత్రలో ఇప్పటికే విద్యుత్ పోరాటాలది ప్రత్యేక స్థానం. ఇటువంటి పరిస్థితుల్లో ఎపి విద్యుత్ రెగ్యులేటరీ మండలి ఇటువంటి అదనపుప భారాల్ని మెగా ఇండస్ట్రియల్ సర్వీసులు నుంచి లేదా, ప్రభుత్వాల బొక్కసం నుంచి రాబట్టుకో వడం కొంతవరకు సమంజసంగా ఉంటుందేమో ఆలోచించుకోవాల్సి ఉంది. ఉమ్మడి జిల్లాలోని ఎనిమిదిన్నర లక్షల కుటుంబాలపై భారాలను ఇంతలంతలుగా భారాలు మోపడం క్షంతవ్యం కాదు. బిపి ఎల్ కేటగిరీలోని వారిపై విద్యుత్ భారాల్ని మోపడం ద్వారా సామాన్యుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడం మినహా ఎటువంటి ప్రయోజనం ఉండదని గమనించాలి. ఇటువంటి ట్రూ అప్ ఛార్జీల పేరుతో కూడిన అదనపు వడ్డింపుల కారణంగా రాజకీయ నష్టం మినహా మరే ఉపయోగం ఉండదనే సత్యాన్ని గ్రహించాల్సి ఉందనడంలో సందేహం లేదు.

- ప్రజాశక్తి- కడప ప్రతినిధి

ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు జారీ : గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఎటువంటి సర్వీస్ ఛార్జి లేకుండానే ఉచితంగా అవసరమైన సర్టిఫికెట్లు జారీ చేస్తారని కలెక్టర్ గిరిష పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని మాసాపేట-1 శ్రీ వెంకటేష్వర స్వామి ఆలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా ఇవ్వడంతో పాటు మరే ఇతర అవసరమైన సర్టిఫికెట్లనుసైతం త్వరితగతిన అందజేస్తారని తెలిపారు. . అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని చెప్పారు. అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలన్నారు. జులై 1 నుంచి సచివాలయాలలో జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో దాదాపు అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని టెక్నికల్, ఏ ఇతర సమస్యల వల్ల ప్రభుత్వ పథకాలు అందని వారికి కూడా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 100 శాతం పథకాలు అందించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి ఒక్కరికీ తప్పక మేలు జరుగుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాష మాట్లాడుతూ గతంలో కుల ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డులు తదితర పత్రాలు పొందాలంటే ప్రజలు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగేవారన్నారు. నేడు సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే ప్రజల అవసరాలకు సంబంధించిన పనులన్నీ అప్పటికప్పుడే ఇస్తారని తెలిపారు అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా వివిధ రకాల సర్టిఫికెట్లను ప్రజలకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, డిఒ పురుషోత్తం, జగనన్న సురక్ష మండల స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, మాసాపేట వార్డ్ కౌన్సిలర్లు పద్మావతమ్మ, ఈశ్వర్ ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సేవలు వెలకట్టలేనివి : ఇఒ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

నిత్యం మురుగులో మగ్గుతూ రోడ్లపై చెత్త, చెదారం లేకుండా మురికి కాలువలు, రోడ్లను శుభ్రం చేస్తున్న పంచాయతీ కార్మికుల సేవలు వెలకట్టలేనివని స్థానిక పంచాయతీ ఇఒ ఉదయ్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గంగులమ్మ, ఉపసర్పంచ్ కేశవ రెడ్డి చేతులమీదుగా పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు వర్షం, ఎండ, చలి దేనికి లెక్కచేయకుండా పట్టణాలు, గ్రామాలను శుభ్రం చేస్తూ దోమలు వృద్ధి చెందకుండా, రోగాలు ప్రబలకుండా ప్రజల ఆరోగ్యాన్ని నిరంతరం కాపాడుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి

ప్రజాశక్తి- రాయచోటి

యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు, టిడిపి నియోజకవర్గ నాయకులు సుఖవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. శనివారం పట్టణ పరిధిలోని గాలివీడు రింగ్ రోడ్డు క్రికెట్ మైదానంలో అన్నమయ్య ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్ (ఎపిఎల్) ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, అందరూ స్నేహభావంతో, ఐకమత్యంతో ఎటువంటి సమస్యలు లేకుండా టోర్నమెంట్‌ను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం ఏర్పడుతుందని, క్రీడాకారుల మధ్య స్నేహ భావం కూడా పెంపొందుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆర్గనైజర్లు దిలీప్ రాయల్, గణేష్ రెడ్డి, వినీత నాయుడు మాట్లాడుతూ క్రీడా పోటీలలో విజేతలకు విన్నర్స్‌కు రూ.50 వేలు, రన్నర్స్‌కు రూ.20 వేలు చొప్పున నగదు బహుమతులు అందజేస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీధర్రెడ్డి, టిడిపి నాయకులు లాయర్ సతీష్ రెడ్డి, మన్నేరు రామాంజనేయులు, మాజీ కౌన్సిలర్ సహాదేవా, బడిశెట్టి రవి, చెన్నకృష్ణ నాయుడు, టీఎన్ఎస్ఎఫ్ శివా, జనార్ధన్, రామాంజులు నాయుడు, షబ్బీర్, టీఎన్ఎస్ఎఫ్ శివ, శ్రీనివాసులు పాల్గొన్నారు.



టిడిపి మినీ మేనిఫెస్టో గురించి మహిళలకు వివరిస్తున్న నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మినీ మేనిఫెస్టో

- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి కలికిరి

పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు మినీ మేనిఫెస్టో విడుదల చేశారని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి ప్రజలకు వివరించారు. శనివారం కలికిరి పట్టణంలో ఇంటింటి టిడిపి నల్లారి కార్యక్రమం ఐదవరోజు నాయకులు కార్యకర్తలతో ఉత్సాహంగా కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ఐదు కోట్ల మంది భవిష్యత్తు కోసం విడుదల చేసిన తొలి మినీ మ్యానిఫెస్టోతో అధికార వైసిపికి నిద్రపట్టడం లేదన్నారు. పట్టణంలో టిడిపిర్లు, శీనయ్యకాలనీ, రామ్‌నగర్ కాలనీ, అమరనారెడ్డి కాలనీ ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ మేనిఫెస్టో గురించి వివరించారు. రాష్ట్రంలో యాభైశాతం ఉన్న బీసీల భద్రతకోసం ప్రత్యేక చట్టం తీసుకవస్తామన్నారు. రాష్ట్రంలో పాసు పుస్తకం కలిగిన అన్నం పెట్టే అన్న దాత రైతుకు ఏడాదికి ఇరవైవేల రూపాయలను ఇవ్వనున్నామన్నారు. నియోజకవర్గంలో పట్టు సాధించడానికి టిడిపి శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ, ఇంటింటి నల్లారి కార్యక్రమంలో పాల్గొని నుండి వారి సమస్యలను తెలుసుకుంటూ, వారికి భరోసా కల్పించారు. వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లారి లక్ష్మీకర్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి నల్లారి చంద్రారెడ్డి, సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, గుట్టపల్లి సునీల్‌కుమార్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ ఉపా ధ్యక్షులు పసుపూరి చంద్రశేఖర్, మండల అధ్యక్షులు నిజాముద్దీన్, మాలతి, గుండ్లూరు భాస్కర్‌రెడ్డి, అవినాష్ రెడ్డి, ఆగస్టీన్, మహల్ మున్సర్, వైజాగ్ బాషా, సనావుల్లా, సైపుల్లా, షర్ఫుద్దీన్, వర్మ, అప్రోజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా 'కొల్లం' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

వైసిపి సీనియర్ నాయకులు కొల్లంగంగిరెడ్డి జన్మదినాన్ని వైసిపి కార్యాలయంలో శనివారం ఆ పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కొల్లం గంగిరెడ్డికి ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, వైసిపి రామిరెడ్డి ధ్వజరెడ్డి పుష్పగుచ్చం అందజేసి కేక్‌కట్ చేసి శాభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకు మార్‌రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, చెవ్వు శ్రీనివా సులురెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర యాదవ్, వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.విజయకుమార్‌రెడ్డి, జడ్‌పిటిసి రత్నమ్మ, ఉప సర్పంచ్ తోటశివసాయి, ఎంపిటిసి జనార్దన్‌రాజు, రాజేంద్ర, రాజగోపాల్, అంజిరెడ్డి, రాజారెడ్డి, రమణారెడ్డి, మలిశెట్టి వెంకటరమణ, కరిముల్లా, రాజేశ్వరి, అరుణ పాల్గొన్నారు.



సిమెంట్ రోడ్డుకు భూమిపూజ చేస్తున్న ముద్దా రామసుబ్బారెడ్డి

సిసి రోడ్డు పనులకు భూమిపూజ

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని దలవాయిపల్లి గ్రామంలో శనివారం వైసిపి సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి జన్మదినం పురస్కరించుకొని మండల వైసిపి యువనాయకుడు ముద్దా రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సిమెంటు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో రోడ్డు లేని గ్రామం, తాగునీరు, విద్యుత్ లేని గ్రామాలు ఉండకూడదనే దృఢ సంకల్పంతో పనిచేస్తున్నామని తెలిపారు. కొల్లం గంగిరెడ్డి జన్మదినం రోజున శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం దలవాయిపల్లి గ్రామ సర్పంచ్ వహీదా, సిద్దు, వైఎస్ఆర్సిపి ఐటి వింగ్ నల్లమారు సుదర్శన్ రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేయడం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

వెలిగల్లులో రెండు నెలలు చేపల వేట నిషేధం

ప్రజాశక్తి-గాలివీడు

రెండు నెలల పాటు వెలిగల్లు ప్రాజెక్టులో చేపలవేటకు నిషేధం విధిస్తున్నట్లు జిల్లా ఉప మత్స్యశాఖ ఉపసంచాలకులు రాజశేఖర్ తెలిపారు. ఆగస్టు 31 వరకు 62 రోజుల పాటు వెలిగల్లులో నిషేదం అమలులో ఉంటుందన్నారు. ఈ సమయంలో తల్లి చేపలు గుడ్డు దశలో ఉంటాయని అందు వల్ల చెరువులో చేపలు ఉత్పత్తికి ఆటంకలుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను అతిక్రమించి చేపలవేట కొనసాగించే వారిపై చర్యలు తీసుకుంటామని, వారికి ఇచ్చిన లైసెన్సులు కూడా రద్దు చేస్తామన్నారు. ఈ విషయాన్ని ముత్యశాఖ కార్మికులు గమనించాలని కోరారు.



జీవనజ్యోతి బీమా చెక్కును అందుకుంటున్న లగిడి మౌనిక

పిఎం జీవనజ్యోతి బీమా పంపిణీ

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని అప్పయ్య రాజుపేట గ్రామానికి చెందిన లగిడి సులోచన ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. మృతురాలు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా దరఖాస్తు చేసుకోవడంతో ఎపిజిబి పుల్లంపేట శాఖ సిబ్బంది మృతురాలి కోడలు లగిడి మౌనికకు శనివారం బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూ.2లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా మౌనిక మాట్లాడుతూ బ్యాంకులో ప్రధానమంత్రి జీవనజ్యోతి ప్రమాద బీమా చేసుకున్న విషయమే కుటుంబ సభ్యుల ఎవరికి తెలియదని అన్నారు. బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ కృషితోనే తమకు రెండు లక్షల రూపాయల నగదు వచ్చిందని కృతజ్ఞతలు తెలిపారు. బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్‌లో 18 సంవత్సరముల నుంచి 50 సంవత్సరాల లోపు ఉన్న ఖాతాదారులందరూ ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం, 18 సంవత్సరముల నుంచి 70 సంవత్సరాలు లోపు ఉన్న ఖాతాదారులందరూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం చేసుకొని రూ.4లక్షలు ప్రమాద బీమా సౌకర్యం పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది విజయ్, శశికళ, వెంకటరావు, జగ్గు బాబు పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది

నందలూరు : జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం ఎదురుగా ఉన్న సౌమ్యనాథ అన్నదాన ట్రస్ట్‌లో శనివారం క్రీ.శే.డాక్టర్ బండారురవీంద్ర జ్ఞాపకార్థం సతీమణి డాక్టర్ జ్యోతి, కుమార్తె డాక్టర్ సుమనలు భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షులు యెద్దుల సుబ్బరాయుడు మాట్లాడుతూ తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రస్తుతం వారానికి మూడు రోజులపాటు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి చక్రాల రామసుబ్బన్న, సభ్యులు సాయి, పెంచలయ్య, లంకాయగారి సుబ్బరామయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి -రాజంపేట రూరల్

ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని తక్షణమే పరిష్కరించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజలకు 462 వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను, సిఎం సహాయనిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజంపేట మున్సిపాలిటీకి సిఎం ఇప్పటికే రూ.58 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు మర్రి, సుమియా, పట్టణ అధ్యక్షులు కృష్ణారావు, జెసిఎస్ కన్వీనర్ వడ్డెరమణ, గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ హస్తవరం, ఉమామహేశ్వర్‌రెడ్డి కౌన్సిలర్లు న్యాయమతుల్లా, పసుపులేటి సుధాకర్, రఘురామిరెడ్డి, సత్యాల రామకృష్ణ, ముజఫర్, మురళి ఆచారి, సుబ్రహ్మణ్యం గౌడ్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు వైసిపి నాయకులు పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** ప్రజా సమస్యలను తెలుసుకోవడం, ప్రభుత్వ పథకాలకు అర్హులైనవారికి లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతోనే సిఎం జగన్ జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మండలంలోని బొజ్జవారిపల్లి గ్రామ సచివాలయ ఆవరణలో జగనన్న సురక్ష నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, డిఎస్ఒ రఘురాం,జడ్‌పిటిసి రత్నమ్మ, కోడూరు ఉపసర్పంచ్ తోటశివసాయి, ఎంపిడిఒ జాషువా, బిసి మానిటరింగ్ సభ్యులు సుబ్రహ్మణ్యం, సర్పంచ్ సుబ్బయ్య, ఉప సర్పంచ్ సిద్ధ, మాజీ సర్పంచ్ మాదిశ్వ సుబ్రహ్మణ్యం, పురుషోత్తం, సూర్యనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి- బి.కొత్తకోట** నగర పంచాయతీ నాలుగవ సచివాలయం కన్వీనర్లు కంచి కళ్యాణ్‌కుమార్‌రెడ్డి, సిఆర్ చిన్ని కృష్ణ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. నగర పంచాయతీ కమిషనర్ నరసింహ ప్రసాద్ ఆదేశాల మేరకు ఆర్ఐ శ్రీనివాసులు, మండల జెఎసి కన్వీనర్ హరి, నాలుగవ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, విఆర్ఒ హైదర్, వాలంటీర్లు ఎంఎల్ఒ ఇంతియాజ్, మహిళా పోలీసు, వాలంటీర్లు మనోజ్, గృహసారథులు వాణి, సచివాలయం సిబ్బంది సమీర్, హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి, శ్రీనివాసులు, మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ధృవీకరణ పత్రాలు మంజూరు చేశారు. కార్యక్రమంలో జగనన్న సురక్ష కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి సతీష్ కుమార్, డిటి మొహమ్మద్ అన్సారి, వెల్ఫేర్ మౌలా, విఆర్ఒ అమర్‌నారాయణ, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి :** అగ్రహారం గ్రామంలో సర్పంచ్ ఉషారాణి, బండ్లపై గ్రామంలో మండల వైసిపి ఇన్‌ఛార్జి ఆర్.ఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆగ్రహారంలో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్పంచు ఉషారాణి, ఎంపిటిసి కుసుమ దయాకర్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, ఆర్‌బికె చైర్మన్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, రాజంపేట పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కొమ్మేపల్లి శ్రీనివాసులురెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ రామమోహన్‌రెడ్డిలు కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సి.ఆర్.మంజుల, ఎంపిడిఒ శేషగిరిరావు, ఇఒపిఆర్‌డి చలపతిరావు, డిటి తపస్విని, నాయకులు కైలాసపతి, దయాకర్ రెడ్డి, రెడ్డి భాస్కర, యుగంధర్ రెడ్డి, సుధాకర, కే.శ్రీనివాసులు, శశిధర్‌రెడ్డి, డవ్ నాగరాజా, మౌలాలి, పంచాయతీ కార్యదర్శులు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **కలకడ :** జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్విని చేసుకోవాలని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ కోరారు. మండలంలోని బాటవారిపల్లి, దేవులపల్లి పంచాయతీలలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పరమేశ్వర్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, జడ్‌పిటిసి



నందలూరు : మహిళకు ధృవపత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

హారిక, మండల సచివాలయం కన్వీనర్ మోహన్‌రాజా, తహశీల్దార్ ప్రదీప్, డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్ ఇఒపిఆర్‌డి లతీఫ్‌ఖాన్, జిల్లా ఉద్యాన వనశాఖ అధికారి, నోడల్ అధికారి, కొన సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, సెక్రెటరీ షబానా భాను, శివకుమార్, పార్టీ నాయకులు రెడ్డప్ప, అంజన్ కుమార్, దేవులపల్లి సర్పంచ్ వెంకట్రామన, సచివాలయం కన్వీనర్ రెడ్డప్ప, ఎపిఎం రమేష్, ఎపిఒ చెన్న కేశవులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు. **రామపురం :** జగనన్న సురక్ష సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సిఇఒ రమణారెడ్డి, ఆర్‌డిఒ రంగారెడ్డిలు అన్నారు. మండలంలోని గువ్వలచెరువు, కుమ్మరపల్లి గ్రామాలలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో రామపురం మండల ప్రత్యేక అధికారి సుస్మిత, ఎంపిడిఒ హైదర్‌వలి, టిడికిశోర్, ఇఒపిఆర్‌డి ఉషారాణి, ఆర్ఐ రవికుమార్, జడ్‌పిటిసి సభ్యుడు మాసన్న వెంకటరమణ, మండల ఉపాధ్యక్షులు శివశంకర్‌రెడ్డి, సర్పంచ్‌లు రత్నమ్మ, భారతి, ఎంపిటిసిలు మౌలా, రసూల్‌బి, కో-అప్షన్ సభ్యులు జిలానిబాషా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కోటి బసిరెడ్డిలు పాల్గొన్నారు. **కలికిరి:** జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్ రెడ్డివారి కుమార్‌రెడ్డి, జడ్పిటిసి పద్మజ లోకవర్ధన్ తెలిపారు కలికిరి మేజర్ పంచాయతీ, పతేగడ పంచాయతీలలో జగనన్న సురక్షపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, ఎంపిడిఒ గంగయ్య, తహశీల్దార్ భాగ్యలత, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **నందలూరు:** నాగిరెడ్డిపల్లె వన్ సచివాలయానికి సంబంధించి అరవపల్లె షాదీఖానాలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు. అర్హులైన వారికి కుటుంబ, కుల, ఆదాయ సర్టిఫికెట్లలో ఎమ్మెల్యే, ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ జంబు సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ భూమన శివ శంకర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ, తహశీల్దార్ సత్యానందం, మండల కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. **వీరబల్లి :** ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి, సర్పంచ్ సిద్ధవటం నాగులమ్మల ఆధ్వర్యంలో డి.రాచపల్లి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జాకీర్ హుస్సేన్, ఎంపిడిఒ మల్లేశ్వరి, మండల జెసిఎస్ కన్వీనర్ నరేష్, లాయర్ పవన్‌కుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు. **పెద్దమండ్యం :** మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ వివిధ ప్రభుత్వ పథకాలు అందించడానికి జగనన్న సురక్ష పథకం ముఖ్య ఉద్దేశ్యం అని ఎంపిపి పూర్ణ చంద్రిక, జడ్‌పిటిసి పీరమ్మ పేర్కొన్నారు. పెద్దమండ్యం బండ్రేవు సచివాలయంలో సమా వేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పెద్దమండ్యం సర్పంచ్ బాషా, బండ్రేవు సర్పంచ్ భారతి పాల్గొ న్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ రాము, ఎంపిడిఒ శ్రీధర్‌రావు, ఇఒపిఆర్‌డి జనార్దన్, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌లు గాజుల రామకృష్ణ, సురేష్‌బాబు, ఎపిఒ మురళి, హౌసింగ్ ఎఇ సందీప్ పాల్గొన్నారు. **కురబలకోట :** మండలంలోని అంగళ్లు, ముదివేడు గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ పోరెడ్డి విశ్వా రెడ్డి,ముదివేడు లో రాయల్ బ్రదర్స్ ఫిరోజ్ ఖాన్, ఎం.అంజద్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారనాథరెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలు అందుమతాయని అన్నారు. కార్యక్రమంలో బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిపి దస్తగిరి, సర్పంచ్ సహనాజ్ బేగం, తహశీల్దార్ భీమేశ్వరరావు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** మండలంలోని అనంతపురం గ్రామ సచివాలయంలో వాలంటీర్లు , గ్రామ ప్రజలు తో కలిసి జగనన్న సురక్ష కార్యక్రమంపై సమా వేశంను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, ఎంపిడిఒ వెంకట్రమన రెడ్డి, కో-అప్షన్ సభ్యులు సయ్యద్‌అమీర్, సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డి, గడ్డంకల్యాణి ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దుర్గయ్య, ఎపిఎం నిరంజన్, పంచాయితీ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, విఆర్ఒ పుష్పరాజ్ పాల్గొన్నారు.



కురబలకోట : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి

పిహెచ్‌సిలో డిఎంహెచ్‌ఒ తనిఖీ

ప్రజాశక్తి-కలకడ

మండలంలోని ఎర్రకోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దేవలపల్లి సచివాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్‌ఒ డాక్టర్ కొండయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. దేవలపల్లి సచివాలయంలో హెల్త్ వెల్నెస్ సెంటర్‌లో రికార్డులు, రిపోర్టులు, మందులను తనిఖీ చేశారు. ఎల్‌సిడిసి సర్వే, వ్యాధి నిరోధక టీకాలు, మూడవ విడత వైఎస్ఆర్ కంటివెలుగు రికార్డులు పరిశీలించారు. గర్భిణులు, బాలింతలకు, యాభైసంవత్సరాలు పైబడిన వారికి హెచ్‌బి లెవెల్స్ మాన్యువల్ మెథడ్‌లో చేయాలని సూచించారు. వైద్యులు కిషోర్‌కుమార్‌రెడ్డి, జవహర్ బాబులతో మాట్లాడుతూ ఫార్మసీల్యాబ్, వ్యాక్సిన్‌గది రికార్డులను పరిశీ లించారు. విస్తరణ అధికారి జి.జయ రామయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రికార్డులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా అధికారి డాక్టర్ కొండయ్య వెంట జిల్లా సర్వే లైన్స్ అధికారి డాక్టర్.రియాజ్ బేగ్, డిఎన్ఎంఒ డాక్టర్ విష్ణువర్ధన్, హెల్త్ ఎడ్యుకేటర్ బలరామరాజు ఉన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒజి జయ రామయ్య. పిఎంఒఒ పరశురామ్, సూపర్వైజర్ ముజీబ్‌బాషా, బి.రెడ్డమ్మ. ఫార్మసిస్టు షేక్ షరీఫ్, ల్యాబ్ టెక్నీషియన్ జమీల్ అహ్మద్, ఆరోగ్య కార్యకర్తలు ఎస్‌వి రమణమ్మ. డి.వరలక్ష్మి. ఎంఎల్‌హెచ్‌పి రాజ సులోచన, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



రోగులను పరీక్షిస్తున్న డిఎంహెచ్‌ఒ కొండయ్య

నందలూరు పిహెచ్‌సిలో డిప్యూటీ డిఎంహెచ్‌ఒ..

నందలూరు : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఒ చెన్నకృష్ణ శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. వైద్యశాలకు వస్తున్న రోగులకు వైద్య సిబ్బంది సరైన వైద్యం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ సృజన, డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డిలను రాష్ట్ర సిహెచ్‌ఒల అధ్యక్షులు మాజీ సిహెచ్‌ఒ పిల్లి పిచ్చయ్య ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో కలిసి కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



సుదర్శన్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఆర్.జె.వెంకటేష్, నాయకులు

అన్యాయాన్ని ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం దుర్మార్గం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అధికార వైసిపి అన్యాయాలని ప్రశ్నిస్తే పోలీసులు అక్రమ అరెస్టులకు పాల్పడడం దుర్మార్గమని రాజంపేట పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన తెలుగు యువత రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు పి.సుదర్శన్ రెడ్డి సోషల్ మీడియాలో స్థానిక ఎమ్మెల్యే అక్రమంగా ఇసుక, మట్టి రవాణా చేస్తున్నారనే విషయాన్ని పోస్టింగ్ పెట్టారని, అధికార పార్టీ నాయకులు ఆదేశాలతో మదనపల్లి వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారన్నారు. సుదర్శన్ రెడ్డి అరెస్టు విషయం తెలుసుకున్న వెంటనే తంబళ్లపల్లి, మదనపల్లి నియోజకవర్గాల నుండి వందలాదిగా టిడిపి కార్య కర్తలు మదనపల్లి తరలివచ్చారన్నారు. తంబళ్లపల్లి మాజీ శాసన సభ్యులు జి.శంకర్ యాదవ్ పోలీసులతో మాట్లాడగా సుదర్శన్‌రెడ్డిని విడు దల చేశారు. సొసైటీ కాలనీలో మాజీ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో సుదర్శన్‌రెడ్డిని పరామర్శించి, టిడిపికి అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో అధికార వైసిపికి ఘోరపరాభవం తప్పదని అన్నారు. ఇప్పటికే ప్రజలు వైసిపి పాలనల విరక్తితో ఉన్నారని అన్నారు. చంద్రబాబు మరల సిఎం కావడం తథ్యమన్నారు. ఆర్.జె.వెంకటేష్ వెంట యాళగిరి దొరస్వామి నాయుడు, టిడిపి నాయకులు ఉన్నారు.

మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు మెదలైనందున, వేరుశనగ సాగు రైతులు భూమిలో తేమశాతం పెంచుకోవటానికి లోతు దుక్కులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగప్రసాద్ సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఆరు వేల ఎకరాల్లో రైతులు వర్షాధార పంటలైన వేరు శనగ, కంది, అలసంద, ఆనపకాయలు సాగు చేస్తున్నారని అన్నారు. ప్రస్తుత వర్షాలకు రైతులు ఒంటి మడక లేదా ఐదు మడకలతో దుక్కులు చేసుకొంటే, భూమిలో తేమ శాతం పెరిగి, చీడపీడలు తగ్గుతాయన్నారు. ఎకరాకు రెండు టన్నులు పశువులు ఎరువు వేసుకోవాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్ జులై చివరి వారం వరకు వేరుశనగ విత్తనాలు వేసుకోవడానికి వాతావరణం అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు.వర్షధార పంటైన వేరుశనగ పంట సాగులో కొన్ని మెళుకువలు పాటిస్తే నాణ్యమైన, అధిక దిగుబడులు సాధించ వచ్చునన్నారు.ఎకరాకు 60 కిలోలు వేరుశనగ విత్తనాలు వేసుకోవాలని సూచించారు. సబ్సిడీతో కె6 రకం వేరుశనగ విత్తనవుకాయలు, మండలంలోని ఆర్‌బికెల ద్వారా వేరుశనగ విత్తనపు కాయలు పంపిణీ చేయడం జరిగిందని వెల్లడించారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-గాలివీడు

పట్టణంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలని అమీన్ మెడికల్ స్టోర్ యజమాని అమీన్ పేర్కొన్నారు. కడప లైఫ్ లైన్ ఆస్పత్రి, గాలివీడు మెడికల్ స్టోర్ సఫారలేబవారి ఆధ్వర్యంలో సంయుక్తంగా ఈ మెగా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్యశిబిరంలో చెవి, ముక్కు, గొంతు, కంటి వ్యాధులకు చికిత్స నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గుండె జబ్బులు, గ్యాస్ట్రిక్ ట్రుబల్, బిపి, షుగర్ వ్యాధులకు సైతం వైద్యసేవలు అందిస్తారని చెప్పారు. వైద్యులు డాక్టర్ రబ్బాని, డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ ఇమామ్ సాధిక్ ఆధ్వర్యంలో వైద్యసేవలు అందిస్తారని చెప్పారు.



నందలూరు : సత్కారం అందుకుంటున్న డాక్టర్ రమణ

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం ఉపాధ్యక్షులు ఎం.వి.రమణ, ప్రధాన కార్యదర్శి డి.వి.ఎస్.రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం రమణ ప్రాథమిక చికిత్సాలయంలో వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్‌కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిధాన్ చంద్రరాయ్, డాక్టర్ బి.సి.రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం జరుపు కుంటున్నామని అన్నారు. అనంతరం ఎం.వి.రమణ, డి.వి.ఎస్.రాజులను గ్రామీణ వైద్యులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్య క్రమంలో ఆర్‌ఎంపి వైద్యులు వైసిఎస్.రాజు, సిద్దు కృష్ణారెడ్డి, ప్రవీణ్‌కుమార్, నాగరాజు, బి.కుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు.**పీలేరు :** ఆసుపత్రికి వచ్చే రోగిని అతిథిగా భావించి వారి అరోగ్య సమస్యలకు తగిన వైద్యం అందించే ఆరోగ్య ప్రధాతలైన వైద్యాధికారులు డాక్టర్ రమేష్‌రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్‌లను సన్మానించారు. జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది వైద్యాధికారులను దుశ్శాలువ, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్య వేక్షకులు కుసుమ, ఫార్మసిస్టు, స్టాఫ్ నర్స్ లక్ష్మి, శిరీష ,అనిత, ల్యాబ్ టెక్నీషియన్ కుమార్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఎర్రచందనం పార్క్ అభివృద్ధికి కృషి

- ఎఫ్ఆర్ఒ రఘునాథరెడ్డి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

పట్టణంలోని వెంకటేశ్వరపురం సమీపంలోని ఎర్రచందనం పార్కును రూ.50 లక్షల రూపాయలతో అభివృద్ధి చేయనున్నట్లు ఎఫ్ఆర్ఒ వై.రఘునాథరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అటవీశాఖ పిసిసిఎఫ్ మధుసూదన్ రెడ్డి ఎర్రచందనం పార్కును సందర్శించి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారని అన్నారు. కోడూరుతో పాటు రాజంపేట, రాయచోటి, మదనపల్లెలోనూ పార్కులను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారని చెప్పారు. కోడూరు ఎర్రచందనం పార్కులో ఇప్పటి వరకు దాదాపు రూ.9లక్షల వరకు పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామని, మరో రూ.50 లక్షలతో నిధుల కోసం ప్రతిపాదనలు తెలిపారు. ఎర్రచందనం పార్కులో బోటింగ్, షటిల్ కోర్టు, వాలీబాల్ కోర్టు, వాకింగ్ పాత్, కెఫటీరియా, తదితర వసతులు పునరుద్ధరిస్తామని తెలిపారు.

అంగన్వాడీల సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి-కలికిరి



అంగన్వాడీ కార్యకర్తలు రాజమ్మ, అలివేలును సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

విధి నిర్వహణలో అంగన్వాడీ టీచర్ల సేవలు ఆదర్శనీయమని సిపిడిఒ భారతి హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలలో జరిగిన అంగన్వాడీ కార్య కర్త లు రాజమ్మ, అలివేలు పదవీ విరమణ కార్య క్రమానికి ఆమె హాజరయ్యారు. ఇందిరమ్మ కాలనీ అంగన్వాడీ కేంద్రానికి చెంది న రాజమ్మ, రెడ్డి వారి పల్లికి చెందిన అలివేలమ్మ గత 20 సంవత్సరాలుగా అంగన్వాడీ కార్యకర్తగా పని చేస్తూ ఎంతో మంది ప్రజల చేత మన్ననలు పొందా రని, నిస్వార్థంగా అంగన్వాడీ కార్యకర్తలు చేసే సేవలు హర్షనీయమన్నారు. చిన్నపిల్లలకు, గర్భిణులకు సేవ చేయడం అభినందనీయం అన్నారు. వారికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పదవి విరమణ చేసిన రాజమ్మ, అలివేలు మాట్లాడుతూ చిన్న పిల్లలకు సేవ చేయడంతోఎంతో భాగ్యమని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సంపత్ కుమార్, వైస్ హెచ్ఎం ప్రకాష్, సూపర్వైజర్ మహాలక్ష్మి, అరుంధతి, రాణి, అమ్మాజీ పాల్గొన్నారు.



వంట గదిని పరిశీలిస్తున్న జడ్‌పిటిసి బృందం

ఎపిఆర్‌జెసి పాఠశాల పరిశీలన

ప్రజాశక్తి-పీలేరు

కెవిపల్లి మండలం, గ్యారంపల్లిలోని ఎపిఆర్‌జెసి పాఠశాల, కళాశాలను శనివారం మండల జడ్‌పిటిసి గజ్జల శృతి శీన్‌రెడ్డి, ఎంపిపి ఈశ్వరమ్మ, పీలేరు ఎఎంసి చైర్మన్ ఎల్లయ్య, వైసిపి నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉపాధ్యాయ, అధ్యాపకులు వారి దృష్టికి తీసుకెళ్లారు. విద్యాసంస్థ భవనాల నిర్మాణం జరిగి చాలా కాలం కావడంతో పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయని తెలిపారు. వర్షాకాలంలో తరగతి గదిలో కూర్చోవడం చాలా ఇబ్బందికరంగా ఉందని ఉందన్నారు. డార్మెటరీ ఆవరణంలోని తైలం చెట్లు బిల్డింగ్ కన్నా ఎత్తుగా పెరిగిపోయి ఉన్నాయని, జోరుగా గాలి వీచినప్పుడు ఆ చెట్లు విరిగి భవనంపై ఎక్కడ పడుతాయో అన్న భయంతో తాము గడుపుతున్నామని అన్నారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా పాఠశాల ప్రిన్సిపల్ నాయకులను కోరారు. ఎంపిపి ఈశ్వరమ్మ, జడ్‌పిటిసి శృతి శీన్‌రెడ్డి మాట్లాడుతూ విద్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యతని, హాస్టల్ ఆవరణంలో దోమలు, ఈగలు రాకుండా బ్లీచింగ్ చల్లించాలని సూచించారు. తనిఖీలో సచివాలయాల కన్వీనర్ సతీష్ కుమార్‌రెడ్డి, మల్లికార్జున, దండు వెంకటరమణారెడ్డి, చంద్రకళ పాల్గొన్నారు.

వాసవి క్లబ్ సౌజన్యంతో 'డాన్ టూ డస్క్'

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లె వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కదిరి రోడ్డు సంఘం ఫంక్షన్ సమీపంలో భారత్ హైస్కూల్లో డాన్ టూ డస్క్ ప్రోగ్రాం నిర్వహించినట్లు వాసవి క్లబ్ ప్రెసిడెంట్ బి.నరేంద్రకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఇసి బండారు వెంకటేశ్వర్లు, గౌరవ అతిథిగా గుండా రమేష్ బాబు, ఐఇసి ఆఫీసర్ కెఎస్ క్రిష్ణమూర్తి, డిస్ట్రిక్ట్ గవర్నర్ వెంకటేష్ బాబు, అర్.సి.పి.సుకుమార్, యం.విమలలు హజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా ప్రజాహితంలో భాగంగా ప్రజల సౌకర్యార్థం ఎనిమిది బేంచిలు ఎర్పాటు, రైతుబంధు కింద రైతుకు స్ప్రేయింగ్ మిషన్ ఇవ్వడం, రక్షకమిత్రలో దేశ సైనికులను నలుగురికి సన్మానం, ఆర్యవైశ్య కుటుంబానికి నెల సరుకులు ఇవ్వడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ బి.నరేంద్రకుమార్, కార్యదర్శి అశోక్‌కుమార్, కోశాధికారి అర్.లక్ష్మీపతి, డిపిఒ కోనాప్రభాకర్, పాస్ట్ ప్రెసిడెంట్స్ సభ్యులు పాల్గొన్నారు.



డాన్‌టు డస్క్ కార్యక్రమంలో వాసవీక్లబ్ సభ్యులు